22 ఏప్రిల్ 2024

# ధరిత్రీ దినోత్సవం

ప్రపంచం v ప్లాస్టిక్

పర్యావరణ సమస్యల వలయంలో చిక్కుకున్న భూమాత పరిరక్షణ కోసం ఒక ప్రజా ఉద్యమం కొనసాగాలని సంకల్పించిన గెలార్డ్ నెల్సన్ (అమెరికన్ పార్లమెంట్ సభ్యుడు) 22 ఏప్రిల్ 1970లో ధరిత్రీ దినోత్సవాన్ని ఆరంభించాడు. గత 52 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఒక పర్యవరణ అంశంపై ప్రజలను చైతన్య పరుస్తూ నిరంతరాయంగా సాగుతూ అతి పెద్ద పర్యావరణ ఉద్యమంగా ఈ కార్యక్రమం రూపు దల్చుకున్నది. ఆధునిక పర్యావరణ చైతన్యానికి ఈ ఉద్యమం ఊతమిచ్చిందని చెప్పవచ్చు. మొదటి ధరిత్రీ దినోత్సవానికి అన్యూహ్య స్పందన వచ్చింది. దాదాపు 2 కోట్ల మంది అమెరికన్లు పార్కులు, వీధులు, కళాశాలలకు చేరి ఆరోగ్యకరమైన మరియు సుస్థిరమైన పర్యావరణం కోసం నినదించారు. దేశ విధానకర్తల్ని, నాయకత్వాన్ని కదిలించేలా మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. మొదటి ధరిత్రీ దినోత్సవం రిపబ్లికన్లు, డెమోక్రాట్లనందరనీ రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి తీసుకువచ్చింది. అలాగే పేద, ధనిక; పట్టణ, గ్రామ; రైతులు, వ్యాపారులు, కార్మికులు, పారిశ్రామికవేతలందరినీ ఏకోన్ముఖం చేసింది. మొదటి ధరిత్రి దినోత్సవం అమెరికా పర్యావరణ పరిరక్షణ విభాగం (EPA)) ఏర్పాటుకు దారితీసింది. అలాగే శుద్ధమైన నీరు, గాలి, అంతరిస్తున్న జీవజాతుల చట్టాలను ఏర్పరచటం జరిగింది. ఈ సంవత్సరం ప్లాస్టిక్ & ప్రపంచం అనే అంశాన్ని గురించి ఈ కార్యక్రమం జరుగుతున్నది.

మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రతి ఒక్కటీ పర్యావరణం అని నిర్వచనం. ఇయితే నేడు మన చుట్టూ ఎటు చూసినా ప్లాస్టిక్ కనిపిస్తున్నది. నగరాలలో, పట్టణాలలో, మారుమూల పల్లెలలో, కొండలలో, అడవులలో, పొలాలలో, వాగులు, వంకలు, నదులలో. మహా సముద్రాలలో, ఎందెందు చూచిన అందందే కలదు అన్నట్లు ప్లాస్టిక్ చేరని చోటు లేదు, వాడని మనిషి లేడు. అద్భుతమైన ఆవిష్కరణగా చెప్పుకోబడ్డ ప్లాస్టిక్ నేడు మహమ్మారిలా మారింది. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోయే క్రమంలో విషపూరిత రసాయనాలు వెలువడి, నేల, నీరు, గాలిలో కలవడం జరుగుతుంది. తద్వారా ఫలితంగా మానవ ఆరోగ్యం, ఇతర జీవరాశులకు కు ముప్పు ఏర్పడిం
ది.

తాజా అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి 380 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతున్నది. మొత్తం 20 వ శతాబ్దంలో ఉత్పత్తి అయిన ప్లాస్టిక్ కన్నా గత పదేళ్ళలో ఎక్కువగా ఉత్పత్తి కాబడింది. అలాగే ఈ పరిశ్రమ మరింత వృద్ధి దిశగా వెళుతున్నది. చాలా వరకు ప్లాస్టిక్ ఉత్పత్తి కాలుష్య కారక స్తితిలో, అత్యంత పేదలు నివసించే అవాసాల చేరువలో జరుగుతున్నది. ప్లాస్టిక్ కాల్చివేయడం ఎంతో హానికరం. ఎన్నో విష వాయువులు వెలువడుతాయి. ఈ గాలిని పీలిస్తే మనుషులలో, ప్రాణులలో, జీవ రసాయన చర్యలు గతి తప్పుతాయి. అలాగే పక్షులు, జంతువులూ, జలచర

జీవులకు ప్లాస్టిక్ ప్రాణ సంకటంగా మారింది. చమురు క్షేత్రాలలో ముడి పదార్ధం దగ్గర నుంచి, వివిద ఉత్పత్తులుగా మారడం, వినియోగం, చివరకు చెత్త కుప్పలకు చేరే దాక ప్రతి దశలోనూ ప్లాస్టిక్ పర్యావరణ ప్రమాదకారిగా ఉంటున్నది.

గత సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 500 బిలియన్ ప్లాస్టిక్ సంచులు ఉత్పత్తి కాబడ్డాయి. అంటే నిమిషానికి 10 లక్షల సంచులు అనుకోవచ్చు. వీటిలో చాలా సంచుల వాడకం కొన్ని నిముషాలు మాత్రమే. ఆ కొద్దిపాటి అవసరం తీరిన తర్వాత అదే సంచులు కొన్ని వందల ఏళ్ళు పర్యావరణంలో పడి ఉంటాయి. కాల క్రమేన అవి విచిన్నం అయినా వాటి సూక్ష్మ అవశేషాలు జీవవరణంలో ప్రతి చోట చేరుతాయి.

ఒక్క అమెరికాలోనే గత సంవత్సరం 100 బిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడయ్యాయి. అనగా ఒక్కో అమెరికన్ పౌరుడు ౩౦౦ బాటిళ్ళు వాడినట్లు లెక్క.ఈ బాటిళ్ళు ఏవీ తిరిగి ఉపయోగించబడవు. అతి కొద్ది మాత్రమే పార్కు బెంచీలుగా ఉపయోగించబడ్డాయి. అమెరికాలో 95 % ప్లాస్టిక్ అసలు పురనుత్పత్తి (రిసైకిల్) కావించబడదు. మిగిలిన 5 శాతం కూడా తక్కువస్థాయి ప్లాస్టిక్ ఉత్పత్తులుగా మార్చుతుంది లేదా ఈ ప్లాస్టిక్ ని పేద దేశాలకు రిసైకిలింగ్ కోసం ఎగుమతి చేస్తుంది. మనకు దాహం వేస్తే వెంటనే వాటర్ బాటిల్ గుర్తుకొస్తుంది. అయితే ఒక వాటర్ బాటిల్ తయారీకి 6 బాటిల్ల పరిమాణం లో నీరు వాడకం జరుగుతుంది.

ప్రపంచ వస్త్ర విపణిలో సంవత్సరానికి 100 బిలియన్ల దుస్తుల అమ్మకం జరుగుతుంది. నేటి ప్రపంచంలో వస్త్ర వినియోగం వేగం సంతరించుకున్నది. వేగంగా ఫాషన్ లు మారిపోతున్నాయి. 15 ఏళ్ళక్రితం కన్నా నేడు ప్రజలు 60 % ఎక్కువ వస్త్రాలను కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ వస్త్రాలు ధరించేది అతి కొద్ది సార్లు మాత్రమే, లేదా కొన్ని అసలు కొన్న వస్త్రాన్ని విప్పడమే జరగదు. 85 % దుస్తులు చెత్త కుప్పలలోకి చేరిపోతాయి. నేటి ప్రపంచంలో 70 % దుస్తులు ముడి చమురు నుండి ఉత్పత్తి అవుతున్నాయి. వస్త్ర వృధా కాలుష్యానికి, పర్యావరణ సమస్యలకి కారణం అవుతున్నది.

ఈ ఏడు “ప్లాస్టిక్కు మరియు ప్రపంచం” అనే పిలుపు ద్వారా ధరిత్రీ దినోత్సవం కాలుష్య రహిత, ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం పిలుపునిస్తున్నది. విద్యార్ధులు, పెద్దలు, వ్యాపార వర్గాలు, ప్రభుత్వాలు, ధార్మిక సంస్థలు, ప్రజా, కార్మిక సంఘాలు, వ్యక్తులు, ప్రభుత్వేతర సంస్థలు ఈ అంశం పై దృష్టి సారించి, 2040 నాటికీ ప్లాస్టిక్ వినియోగాన్ని 60 % నికి తగ్గించాలని ఈ దినోత్సవం దిశా నిర్దేశం చేస్తున్నది. ఇందుకోసం ముఖ్యంగా నాలుగు అంశాలపై దృష్టి పెట్టవలసి ఉంది.

22 ఏప్రిల్ 2024

**ధరిత్రీ దినోత్సవం**

ప్రపంచం v ప్లాస్టిక్

1. ప్లాస్టిక్ కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యలపై విస్తృత ప్రజా చైతన్యం తీసుకు రావాలి. ఇందుకోసం మరింత పరిశోధన,మ సమాచార వ్యాప్తి జరగాలి.
2. ఒక్క సారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి, వాడకాన్ని 2030 నాటికీ పూర్తిగా ఆపివేయాలి. ఐక్య రాజ్య సమితి ప్లాస్టిక్ కాలుష్య నివారణ ఒప్పందం (2024) ఆశయానికి ఈ సంకల్పం దోహద పడుతుంది.
3. మితి మీరిన వస్త్ర ఉత్పత్తి, వినియోగాన్ని అరికట్టాలి.
4. ప్రపంచ వస్తు వినియోగ అవసరాల కోసం, పర్యావరణ సానుకూల ఉత్పత్తుల పై పరిశోధన సాగాలి.

ప్లాస్టిక్ కాలుష్య రహితం-పర్యావరణ హితం. మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని ఆలోచించాలి. కొన్ని సూచనలు, సలహాలు

- బజారుకు వెళ్ళేటప్పుడు చేతి సంచి తీసుకు వెళ్ళాలి.
- తడి-పొడి చెత్తను వేరు చేయాలి.
- బయటకు వెళ్ళేటప్పుడు నీటి బాటిల్ వెంట తీసుకు వెళ్ళాలి.
- కాటన్ దుస్తులను వాడితే మంచిది.
- ప్లాస్టిక్ ను కాల్చవద్దు.
- పాకేజింగ్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలి.
- ఒక్క సారి వాడి పడేసే వస్తువులను వాడడం తగ్గించాలి.
- ఎక్కువ కలం మన్నే వస్తువులను ఉపయోగించాలి.
- వాడేసిన వస్తువులను పునర్వినియోగం చేయాలి. (Reuse)
- పాత వస్తువులతో కొత్త వస్తువులు తాయారు చేసుకోవాలి(recycle)
- దైనందిన జీవితంలో వస్తు వినియోగాన్ని తగ్గించుకోవాలి, (reduce)
- పర్యావరణ హితంగా జీవనాన్ని గడపాలి.

## ఈ ధరిత్రీ దినోత్సవాన్ని ఇలా జరుపుకుందాం

- అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిద్దాం
- ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమాన్ని చేపడదాము.
- ర్యాలీ నిర్వహిద్దాం.
- వ్యాస రచన, ప్రసంగ పోటీలు నిర్వహించుకుందాం.
- గ్రామంలో, ఇంటిలో, బడిలో ప్లాస్టిక్ వినియోగం, వ్యర్థ పదార్థాల నిర్వహణపై సమాలోచన, సూచనలు చేద్దాం.
- ప్లాస్టిక్ పునర్వినియోగం పై పోటీలు నిర్వహిద్దాం.
- కళా, సాంస్కృతిక, చైతన్య కార్యక్రమాలను నిర్వహిద్దాం.
- నిర్మాణాత్మక సందేశాలు పంచుకుందాం
- ధరిత్రీ ప్రతిజ్ఞ చేద్దాం.
- సామజిక మాధ్యమాల ద్వారా (ఇంస్టా గ్రామ్, లింక్డ్ ఇన్, ట్విట్టర్(X), ఫేస్ బుక్కు, యు ట్యూబ్ లలో విస్తృత్ర సమాచార వ్యాప్తి సాగిద్దాం.
- పత్రికలకు ఈ విషయాలు పంచుకోవచ్చు.
- ఇంకా కొత్త ఆలోచనలతో ఈ కార్యక్రమాన్ని జరుపుకోవచ్చు.

### ప్రతిజ్ఞ

"నేను నా నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తానని, బజారుకు వెళ్ళేటప్పుడు చేతి సంచిని, నీళ్ళ బాటిల్ ని తప్పకుండా తీసుకు వెళతానని, వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగాన్ని, పునరుత్పత్తిని చేపడతానని, ఇంట బయట కాలుష్యాన్ని అరికడతానని, పర్యావరణ హితంగా జీవనాన్ని గడుపుతానని, ప్లాస్టిక్ కాలుష్యం లేని పచ్చని ప్రపంచం కోసం పాటు పడతానని ధరిత్రీ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను."

22 ఏప్రిల్ 2024

# ధరిత్రీ దినోత్సవం

ప్రపంచం v ప్లాస్టిక్

**కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ (సి.జి.ఆర్)** 22 ఏప్రిల్ 2010 ధరిత్రీ దినోత్సవం రోజున ప్రారంభించబడినది. ఈ సంస్థ పర్యావరణ చైతన్యానికి, ప్రకృతి పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి సాధన కొరకు కృషి చేస్తున్నది. గత 12 సంవత్సరాలలో 11 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో సుమారు 36 లక్షల మొక్కలు నాటించడం జరిగింది. 2011 సంవత్సరంలో "తూర్పు కనుమల పరిరక్షణ పర్యావరణ వేదిక ను స్థాపించి తద్వారా 2019 సంవత్సరంలో "తూర్పు కనుమల పర్యావరణ నివేదిక" ప్రచురించి భారత మాజీ రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన కోసం కడ్తాల్ మండలం, అన్మాస్ పల్లి గ్రామంలో "ది ఎర్త్ సెంటర్ " పేరుతో పర్యావరణ నాయకత్వ శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పడం జరిగింది. 2013 ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ కార్యక్రమాలను 5వ తరగతి సామాన్యశాస్త్రం పుస్తకంలో పాఠ్యాంశం చేర్చబడింది. 2016, 2017 సంవత్సరాలలో 2 పర్యాయాలు తెలంగాణ ప్రభుత్వంచే "హరిత మిత్ర" అవార్డును అందుకోవడం జరిగింది. 2017 సంవత్సరంలో **క్యాపిటల్ ఫౌండేషన్** ఢిల్లీ వారిచే జస్టిస్. కుల్దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఆవిర్భావం నుండి ప్రతి ఏట పర్యావరణ దినోత్సవాలని జరుపుకుంటున్నది.

*****